



తరగతుల నిర్వహణపై ఫిర్యాదు

నెల్లూరు : ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలల్లో తరగతులను నిర్వహిస్తున్నాయని, అధికారులు పరిశీలించి ఉల్లంఘనులకు పాల్పడుతున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ మేరకు వారు ఆర్ఐఓ డాక్టర్ ఏ .శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.నరేంద్ర, ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా జిల్లాలోని ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలైన నారాయణ ,చైతన్య విద్యాసంస్థలు ముందస్తు తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇంటర్ చదువుతున్న మొదటి సంవత్సరం నుండి ద్వితీయ సంవత్సరానికి వచ్చిన విద్యార్థులకు ముందస్తు తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. తనిఖీలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలకు ప్రభుత్వ అనుమతులు నిలిపివేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి చరణ్,జిల్లా కమిటీ సభ్యులు సుమన్ ఉన్నారు.


ఆర్ఐఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

టిడిపికి బిగ్ షాక్..!

ఇద్దరు కీలకనేతలు వైసిపి గూటికి - అభ్యర్థుల ఎంపిక తెచ్చిన తంట

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :తెలుగుదేశం పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికలో తలెత్తిన వివాదం ముదిరింది. ప్రముఖ వ్యాపారవేత్త గంగా ప్రసాద్‌కు ప్రాధాన్యత ఇచ్చి ఆయన చెప్పిన వ్యక్తులకే టికెట్ ఇచ్చారని, తమకు పార్టీ కనీస సమాచారం. గౌరవం ఇవ్వలేదని సూళ్లూరుపేట సీనియర్ నేత వేనాటి రామచంద్రారెడ్డి, వెంకటగిరిలో టికెట్ ఆశించిన మస్తాన్‌యాదవ్‌లు టిడిపికి రాజీనామా చేసి, సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరారు. రెండు నియోజకవర్గాల్లో టిడిపికి కొంత నష్టంగా చెప్పొచ్చు.

తెలుగుదేశం పార్టీలో నూతన అభ్యర్థుల ఎంపిక ఆపార్టీకి కొత్త చిక్కులు తెచ్చిపెడుతోంది. సీనియర్లను కాదని, సర్వే బృందాలు, బడా నేతలు చెప్పిన వ్యక్తులకే టికెట్లు కేటాయిస్తున్నారని ఆపార్టీలోని సీనియర్ నేతలు రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకర్గాల్లో ఆపార్టీకి పెద్ద షాక్ తగిలింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలో సుమారు 40 సంవత్సరాల నుంచి వేనాటి కుటుంబం రాజకీయాల్లోఉంది. వేనాటి మునిరెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డిలు ఆ నియోజకవర్గంలో కీలకమైన వ్యక్తులు, అక్కడ ఎస్‌సి రిజర్వేషన్ కావడంతో పోటీచేసే అవకాశం దక్కలేదు. ఎవరికి టికెట్ ఇవ్వాలనే విషయమై వారి సలహాలు, సూచనలు తీసుకొని చేయడం పరిపాటిగానే సాగుతోంది. ఇటీవల అభ్యర్థుల ఎంపికలో ఆ కుటుంబానికి కనీస సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. ప్రముఖ పారిశ్రామికవేత్త, గంగా ప్రసాద్, గూడూరు నియోజకవర్గంలో అభ్యర్థుల ఎంపికలో కీలకంగా వ్యవహరిస్తారనే ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం కుమార్తెకు రాత్రికి రాత్రే టికెట్ కేటాయించారు. వెంకటగిరి నియోజకర్గంలో సీనియర్లు ఉండగా, గంగా ప్రసాద్ కోడలు, మాజీ ఎంఎల్ఏ కురుగుండ్ల రామ కృష్ణారెడ్డికి ఇక్కడ నుంచి అవకాశం కల్పించారు. ఇది కూడా గంగా ప్రసాద్ ప్రోత్సా హంతోనే జరిగిందని తెలుస్తోంది. ఇక్కడ నుంచి బిసి అభ్యర్థి మస్తాన్‌యాదవ్ గత కొంతకాలంగా టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. రాకపోవడంతో మంగళ వారం వేనాటి రామచంద్రారెడ్డి, మస్తాన్ యాదవ్‌లు ఇద్దరు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ పరిణామాలు టిడిపికి షాక్ ఇచ్చారు. కార్పొరేట్ శక్తులు, సర్వే బృందాల నివేదికలకే ప్రాధాన్యత ఇవ్వడంతో పార్టీ సీనియర్‌నేతలు అధినేత చంద్రబాబునాయుడుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మరికొందరి నేతలు టిడిపిని వీడుతారనే ప్రచారం సాగుతోంది. ఏం జరుగుతుందో చూడాలి.


సిఎం సమక్షంలో వైసిపిలో చేరిన వేనాటి రామచంద్రారెడ్డి


మస్తాన్‌యాదవ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిఎం



చెక్‌పోస్టుల వద్ద ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు

ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లు, చెక్‌పోస్టులను ఎస్‌పి డాక్టర్ కె తిరుమలేశ్వర రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వలేటివారిపాలెం, కందుకూరు, ఉలవపాడు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని చెక్ పోస్టులను తనిఖీ చేవారు. సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో జిల్లాలో ఎలాంటి అక్రమ మద్యం, నగదు, ప్రలోభపరిచే వస్తువులు సరఫరాకు అడ్డుకట్ట వేయటమే లక్ష్యంగా పని చేయాలని సూచిం చారు.18 చెక్ పోస్టులు, 26 ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలను ఏర్పాటు చేసి, ప్రతి వాహానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ గట్టి నిఘా వుంచామని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులకు ఎన్నికల విధులకు సిద్ధంగా ఉండాలని, శాంతియుతంగా నిర్వహించేలా వ్యూహాలపై దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. కందుకూరు డిఎస్‌పి శ్రీనివాసరావు ,కందుకూరు సిఐ నఫీజ్ బాషా ఉన్నారు.

రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి తప్పనిసరి :కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని జిల్లా ఎన్నికల అధికారి ఎం హరి నారాయణన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడారు. ఈసీ మార్గదర్శకాలను అనుసరించి జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను(పెయిడ్ న్యూస్) ఈ కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన కారణంగా మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు.రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరపున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం నిర్దిష్ట నమూనాలో ప్రకటన ప్రసారం చేసేందుకు 2 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.అదే విధంగా రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు 7 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ అనుమతి మంజూరు చేస్తుందన్నారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు పోలింగ్ ముందు రోజు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి అనుమతి పొంది ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు.ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లే లు, మొబైల్ నెట్వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు వస్తాయన్నారు.


కలెక్టర్ ఎం హరినారాయణన్

'జక్కా' కుమార్తె శారదమ్మ మృతి

నేడు అంత్యక్రియలు - సిపిఎం రాష్ట్ర, జిల్లా కమిటీల సంతాపం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :సిపిఎం సీనియర్ నేత, నెల్లూరు జిల్లా మార్క్సిస్టు ఉద్యమ నిర్మాత కీర్తిశేషులు జక్కా వెంకయ్య కుమార్తె కందల శారదమ్మ (63) మంగళవారం వేకువజామున అనారోగ్యంతో నెల్లూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె జక్కా వెంకయ్య, పార్వతమ్మ దంపతులకు నాల్గవ సంతానంగా బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామరమడుగు గ్రా మంలో జన్మించారు. కొంతకాలంగా ఆనారోగ్యంతో ఉన్నారు.

సిపిఎం సంతాపం

జక్కా వెంకయ్య కుమార్తె మృతికి సిపిఎం రాష్ట్ర, జిల్లా కమిటీలు సంంతాపం ప్రకటించాయి. ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆమె సహకారం అందించారని తెలిపారు. జక్కా వెంకయ్య, జిల్లా ఉద్యమంలో 70 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేశారని, చిన్ననాటి నుంచి శారదమ్మ కమ్యూనిస్టు సానుభూతిరాలుగా, చేయూతనిచ్చిందన్నారు. తల్లిదండ్రుల బాటలో పార్టీకి సహకారం అందించారన్నారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే ఆపార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, జొన్నలగడ్డ వెంకమరాజు, గోగుల శ్రీనివాసులు, కె. అజయ్‌కుమార్, తుళ్లూరు గోపాల్, మూలి వెంగయ్య, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియలు నెల్లూరు ఏసీ నగర్‌లోని వారి స్వగృహం (శ్రీ లక్ష్మీ శ్రీనివాస రెసిడెన్సీ) నుంచి బుధవారం ఉదయం 10 గంటలకు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.


కందల శారదమ్మ

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

ప్రజాశక్తి -లింగసముద్రం : వీధి కుక్కలు దాడి చేయడంతో ఆరు గొర్రె పిల్లలు మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.మండలంలోని వెంగళా పురం గ్రామానికి చెందిన గువ్వల వెంకటేశ్వర్లుకు చెందిన గొర్రె పిల్లలుపై కుక్కలు దాడి చేయడంతో ఆరు గొర్రెపిల్లలు అక్కడ కక్కడే మృతిచెందాయి. మరో ఐదు గొర్రె పిల్లలను తీవ్రంగా కుక్కలు గాయపరిచాయి. దీంతో సుమారు 60వేలు నష్టం జరిగిందని యజమాని వెంకటేశ్వర్లు తెలిపారు.



రూ. 7.58 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు అంతర జిల్లా సరిహద్దు మనుబోలు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా ఎటువంటి ఆధారాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్నరూ.7లక్షలా 58 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మనుబోలు మండలం బద్దెవోలు క్రాస్ రోడ్డు వద్ద జిల్లా సరిహద్దు ఎన్నికల చెక్‌పోస్టు ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం తెల్లవారుజామున మనుబోలు ఎస్ఐ జి.అజయ్‌కుమార్, చెక్‌పోస్టు సిబ్బంది ఎఎస్ఐ షేక్ ముజీర్, హెడ్‌కానిస్టేబుల్ మస్తాన్, కానిస్టేబుల్స్ తనిఖీలు చేస్తున్న నేపథ్యంలో నగరానికి చెందిన కరతం వినోద్‌కుమార్‌రెడ్డి శ్రీకాళహస్తి నుంచి కారులో నెల్లూరు వైపు తరలిస్తుండటాన్ని గుర్తించామన్నారు. మధ్యవర్తుల సమక్షంలో నగదు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలు అవుతున్న నేపథ్యంలో ప్రజలు తమ వద్ద రూ.50 వేలు మించి నగదు ఉంచుకోరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ నగదు ఉంటే దానికి తగిన రశీదులు, పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు.


నగదు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

చంద్రబాబు రోడ్‌షో వాయిదా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ సిఎం, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 27న నెల్లూరు నగరంలో నిర్వహించాల్సిన రోడ్‌షోను వాయిదా వేశారు. జిల్లా నేతలకు ఏర్పాట్లు చేసుకోవాలని సమయం ఇచ్చినా ఇప్పుడే వద్దని పోలింగ్ సమీపంలో రోడ్ షో చేస్తామని స్థానిక నేతలు చెప్పడంతో ఆయన వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది.

డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ నిబంధనల మేరకు 90 రోజుల పాటు డిగ్రీ విద్యార్థులకు తరగతులు నిర్వహించిన అనంతరం సెమిస్టర్ పరీక్షలు నిర్వహిం చాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కనీసం 60 రోజుల పాటు కూడా తరగతులు నిర్వహించకుండా డిగ్రీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలని అధికారులు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్టర్‌ను కలిసి సమస్యను వివరించి, సెకండ్ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.నరేంద్ర, ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని డిగ్రీ మొదటి ఏడాది చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 29 నాటికి మొదటి సెమిస్టర్ పరీక్షలు ముగిశాయన్నారు. డిగ్రీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్ 25 నుంచి నిర్వహించేందుకు అధికారులు ప్రయ త్నాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 90 రోజుల పాటు తరగతులు నిర్వహించి అనంతరం సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కనీసం 60 రోజులు పూర్తికాకుండానే సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలని, అధికారులు ఆదిశగా అడుగులు వేస్తు న్నారన్నారు. సిలబస్ పూర్తి కాకపోవడం, చదువు కొనేందుకు తగిన సమయం లేకపోవడం కారణంగా యూనివర్శిటీ వారు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించాలని భావిస్తే విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతారన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి చరణ్ కుమార్ నగర నాయకులు విష్ణు,పవన్ ఉన్నారు.



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 5వ వార్డు బృందావనం ప్రాంతానికి చెందిన పలు బిసి, ఎస్‌టి కుటుంబాలు మంగళవారం వైసిపికి రాజీనామా చేసి ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ దుర్మార్గాలను వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరటం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపునకు శక్తి వంచన లేకుండా కషి చేయాల సూచించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వం్‌రావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, వార్డు అధ్యక్షుడు దాసరి ప్రమోద్, గేరా నరేష్, కోటేశ్వరరావు భానుచంద్రరావు, జంగాల రాఘవ ఉన్నారు.



దోషులను శిక్షించాలి

ప్రజాశక్తి-కందుకూరు : కాకినాడలో ఇద్దరు అర్చకులపై దాడి చేయడం దారుణమని, ఈ చర్యకు పాల్పడిన దోషులను శిక్షించాలని స్కందపురి బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు ఇప్పగుంట వెంకట నాగరాజారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో దాడిని ఖండించారు.

త్వరలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-గుడ్లూరు : త్వరలో ఇంటింటి ప్రచారం చేస్తానని నెల్లూరు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన గుడ్లూరు చేరుకొని స్థానిక టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు.ా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవలో నిరంతరం పనిచేస్తున్నానని, తనను ఆదరించాలని మండల తెలుగుదేశం నాయకుల్ని కోరారు. టిడిపి మండల నాయకులు పువ్వాడి వేణుగోపాల్ ఇంట్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోక చిరంజీవి ఇంటికి చేరుకొని తనకు మద్దతు తెలియజేయాలన్నారు. త్వరలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు.

కొనసాగిన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -పొదలకూరు : మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి మద్దతుగా ఆయన కుమార్తె కాకాణి పూజిత పొదలకూరులో చేపట్టిన ఎన్నికల ప్రచారం మంగళ వారం రెండో రోజు కొనసాగింది. రెండో రోజు టైలర్స్ కాలనీలో ఆమె ప్రచారం నిర్వహించారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అందరికీ సక్రమంగా అంద డంతో అందరూ సంతో షంగా ఉన్నారని తెలిపారు. సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడంలో తన తండ్రి తో పాటు కార్యకర్తల కృషి ఉందన్నారు. మండల ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

పటిష్టంగా ఎన్నికల కోడ్ అమలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులు ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని రాపూరు, కలువాయి, మండల కేంద్రాలలోని బూత్ లెవల్ అధికారులు, సెక్టోరియల్ ఆఫీసర్లు, పోలీసు అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికలు అందరికీ అనుకూలమైన వాతావరణంలో జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో ఎన్నికలనిర్వణకు నియ మించిన అధికారు లందరూ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ను అమలు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాల్ని రాజకీయ పార్టీలు, రాజకీయ పార్టీ అభ్యర్థులు, అధికారులు అందరు కూడా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లు సజావుగా స్వేచ్ఛగా, నిజాయితీగా ఓటు వేసుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల అధికారులు విధి నిర్వహణలో అపోహలకు తావు లేకుండా విధులను నిర్వర్తించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో చిన్న పొరపాట్లు కూడా జరగకుండా ప్రణాళిక బద్ధంగా పనిచేసే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్షేత్రస్థాయిలో మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ను అమలు చేయాలన్నారు. సిబ్బంది సరియైన శిక్షణ తీసుకొని ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటర్లకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ హరినారాయణన్ వెంకటగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్యాన్ చంద్ రాపూర్ లోని సి. వి. కె .ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కలువాయి మండల కేంద్రం లోని బి.వి.ఎన్.అర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిం చారు. రాపూర్ ఎంపీడీవో గంగయ్య, తహసిల్దార్ బి. వెంకటస్వామి, కలువాయి ఎంపీడీఓ ప్రభాకర్ ,తహసిల్దార్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్


ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

53,54 డివిజన్లలో సిపిఎం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -నెల్లూరు :కేంద్రంలోని బిజెపికి వంత పాడుతున్న వైసిపి, టిడిపి, జనసేనలను ఓడించాలని, సిపిఎం అభ్యర్థిని ఆదరించాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మంగళవారం నగర నియోజకవర్గ పరిధిలోని 53 54 డివిజన్‌లల్లోని వెంకటేశ్వరపురం ఏరియాలోని అంబేద్కర్‌నగర్, గణేష్‌వీధి, లక్ష్మి స్ట్రీట్ ప్రాంతాల్లో ఆయా డివిజన్ శాఖ లా పరిధిలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరుపేదలు నివసిస్తున్న భగత్ సింగ్ కాలనీ ఏర్పాటు చేయడంలో సిపిఎం పాత్ర గణనయమైందన్నారు. ఈ కాలనీలో అనేక మౌలిక వసతులు కల్పన కోసం సిపిఎం అనేక కార్య క్రమాలు నిర్వహించడంలో కీలకభూమిక పోషించిన విషయాన్ని గుర్తు చేశారు. వరదలు సంభవించిన సమయంలో, కరోనా టైమ్‌లో స్థానికంగా ఉన్నటువంటి శాఖ పరిధిలో అనేక కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను ఆదుకున్నా మన్నారు. వరదనీటి ముప్పు నుంచి ఈ ప్రాంత వాసుల ప్రాణభయాన్ని దూరం చేసేందుకు ఈ కాలనీకి ఆనుకొని ఉన్న పెన్నానదికి రివిట్మెంట్ పనులు ప్రభుత్వం పూర్తి చేసి ప్రారంభించాలన్నా రు. టిడక్కో ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసి మౌలిక వసతులు కల్పించాలని అనేక రకాలుగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జనార్దన్ రెడ్డి కాలనీ ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని, అనేక సమస్యలు పరిష్కరించడంలో పార్టీ ప్రజల వెంట ఉండి సాధించామన్నారు. గతం లో ఇక్కడ కార్పొరేటర్ గా పోటీ చేసిన నన్ను ఈ కాలనీ ప్రజలు 1100 ఓట్ల మెజార్టీతో గెలిపించార ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజల కోసం కార్మికుల కోసం ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాటం చేస్తున్న వామపక్షాలు, కాంగ్రెస్ బల పరిచిన సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సిపిఎం నగర్ కార్యదర్శి కత్తి శ్రీని వాసులు , జి నాగేశ్వరరావు, పి సూర్యనారాయణ, మూలం ప్రసాద్, నరసింహ ఐద్వా నగర కార్యదర్శి పద్మ, శాఖ కార్యదర్శి జాఫర్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పలువురికి గాయాలు

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని మోపాడు గ్రామం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. ముగ్గురికి గాయాలు తగిలాయి. కందుకూరు పట్టణం శ్రీరామ నగర్ కాలనీకి చెందిన వారు కూలి పనుల కోసం ఆటోలో బయలుదేరారు. మోపాడు వద్ద కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను పొగాకు చెక్కులతో వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. దాంతో ఆటోలో ప్రయాణిస్తున్న డాలు లక్ష్మమ్మ మృతి చెందగా బూసి లక్ష్మమ్మ, ఉమామహేశ్వరి తో పాటు మరికొందరికి గాయాలు తగిలాయి. గాయపడిన వారిని కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. గాయపడిన వారినివైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తో పాటు పలువురు పరామర్శించారు. కందుకూరు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్షతగాత్రులకు పరామర్శ

ప్రమాద సంఘటన తెలుసుకున్న వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ హుటాహుటిన ఏరియా వైద్యశాలకు చేరుకుని చికిత్స పొందుతున్న క్షతగాత్రులైన బూసి.లక్ష్మమ్మ, ఉమామహేశ్వరి లను పరా మర్శించారు. ఈ ప్రమాదంలో మరణించిన డాలు.లక్ష్మమ్మ మృతదేహాన్ని సంద ర్శించి నివాళి అర్పించారు. ఆమె భర్త హరిబాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతు డయాలసిస్ వైద్యం చేయించుకుంటున్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సాయం అందేవిధంగా చూస్తామని, బాధిత కుటుంబాలకు అండగా వుంటామని భరోసా కల్పించారు.


క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ 'బుర్రా'


రెవెన్యూ వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

రెవెన్యూ వసూళ్లను వేగ వంతం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను సూపరింటెండింగ్ ఇంజినీర్ వి.విజయన్ ఆదేశించారు. మంగళవారం విద్యుత్ భవన్ నుంచి జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రెవెన్యూ బకాయిలు ఎక్కువగా ఉన్న సెక్షన్స్ కు నోడల్ ఆఫీసర్స్ ను నియమించడం జరిగిందని నోడల్ ఆఫీసర్స్ ప్రతిరోజు వారికి నిర్దేశించిన సెక్షన్స్ లో కలెక్షన్స్ మానిటరింగ్ చేసి రెవిన్యూ బకాయిలను రాబట్టాలన్నారు. టెలికాన్ఫరెన్స్ నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క సెక్షన్ ఆఫీసర్ వారి వారి నియోజకవర్గాల్లో ఉన్నటువంటి పోలింగ్ బూత్లకు సెక్షన్ ఆఫీసర్ స్వయంగా వెళ్లి పర్యవేక్షించి వెంటనే నివేదిక సెంట్రల్ ఆఫీస్ కి అందజేయాలన్నారు. సంస్థ వినియోగదారునికి 30 రోజులు విద్యుత్ ఇచ్చి తర్వాతనే విద్యుత్ బిల్లులు అడుగుతున్నామని కాబట్టి రెవెన్యూ వసూళ్లలో ఎవరు అలసత్వం ప్రదర్శించవద్దని రెవెన్యూ వసూళ్లు రాబడితేనే సంస్థ మనుగడ సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శ్రీ శేషాద్రి బాలచంద్ర పాల్గొన్నారు.


స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఎస్ఐ బాల మహేందర్ నాయక్ సూచించారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరిం చుకొని మంగళవారం మండలంలోని పరిసర ప్రాంతాల్లో పోలీస్ సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఎస్ఐ బాల మహేందర్ నాయక్ మాట్లాడుతూ రాబోవు ఎన్ని కల్లో ప్రతి ఓటరూ తమ ఓటుని సద్వినియోగం చేసుకునేందుకు ఎలాంటి ఆటంకం కలగకుండా తాము అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



బ్రహ్మారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి - కందుకూరు : బ్యాంక్ ఆఫ్ బరోడా కందుకూరు శాఖకు వచ్చిన ప్రతి ఖాతాదారుడి ఆదరణ చూరగొన్న వ్యక్తి క్యాషియర్ బ్రహ్మారెడ్డి అని బ్యాంక్ ఆఫ్ బరోడా కందుకూరు శాఖ మేనేజర్ వేముల రవీంద్ర, ఖాతాదారులు పలువురు కొనియాడారు. మంగళవారం స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా కందుకూరు శాఖలో క్యాషియర్ గా విధులు నిర్వర్తిస్తున్న కొరివి బ్రహ్మారెడ్డి బదిలీపై ఇతర ప్రాంతానికి వెళుతున్న నేపథ్యంలో బ్రహ్మారెడ్డికి వీడ్కోలు సభను కందుకూరు శాఖలో ఖాతాదారుల సమక్షంలో ఘనంగా నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖ కందుకూరులో ప్రారంభ మైన 2019 వ సంవత్సరం మార్చి నెల నుండి క్యాషియర్ గా ఖాతాదారులతో ఎంతో సఖ్యతగా ఉంటూ బ్రహ్మారెడ్డి అందరి ఆదరాభిమానాలను చూరగొన్నారన్నారు. కందుకూరు శాఖ మేనేజర్ వేముల రవీంద్ర, అసిస్టెంట్ మేనేజర్ జె వేణుగోపాల్ రెడ్డి, క్రెడిట్ అధికారి శ్రీనివాసరావు, క్లర్క్ కీర్తి దీవెన్, గోల్డ్ అప్రైజర్ అరటిపాముల జనార్ధన్, సిబ్బంది చెన్నమ్మ, సురేష్ ఉన్నారు.


బ్రహ్మారెడ్డిని సన్మానిస్తున్న బ్యాంకు సిబ్బంది

'సోమిరెడ్డి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -పొదలకూరు :స్థానిక టిడిపి పాంతీయ కార్యాలయంలో సోమిరెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. పట్టణంలోని నిమ్మ మార్కెట్ యార్డు దుకాణాలు, పొదలకూరు పెద్ద ఆసుపత్రి, మెగా వాటర్ ప్లాంట్, సిజిఎఫ్ ల్యాండ్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలను సోమిరెడ్డి మండలంలో చేపట్టారని తెలిపారు.టిడిపి నాయకులు బక్కయ్య నాయుడు,కలిచేటి ప్రభాకర్ రెడ్డి, అక్కెం. సుధాకర్ రెడ్డి, పులిపాటి వెంకటరత్నం నాయుడు ,జమీర్ బాష, మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ , అమర్తలూరు. చెంచయ్య,పొట్టి.సుధాకర్ ,వెంపులూరి అరుణ ,కొంగి మస్తానమ్మ, పీ.పీ.ఎన్.ప్రసాద్ యాదవ్, బోగోలు.భాస్కర్ రెడ్డి,పల్లారపు.కష్ణయాదవ్, జీ.వీ.ఆర్,సాధం.గిరి,ఖాదర్ బాష,ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



24వ వార్డులో ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి బుర్రా లక్ష్మీ పట్టణంలోని 24వ వార్డు ప్రశాంతి కాలనీ లో జరిగిన ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె వెంట పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ సచివాలయం కన్వీనర్లు జిల్లా నాయకులు వార్డు నాయకులు ఆలూరి సుందర రావు జంగిలి చెంచయ్య, మహిళా నాయకురాలు బిరుదులు సంధ్యారాణి ఈశ్వరమ్మ రేఖ ఆదిలక్ష్మి కామాక్షి ప్రసన్న కుమారి ఉన్నారు.



విమర్శలు మానుకోవాలి..



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రజలకు రానున్న రోజుల్లో ఏం సంక్షేమాన్ని అందిస్తారో వివరించాలే కానీ, అధికారపార్టీ చేసిన సంక్షేమాన్ని విమర్శించడం పనిగా పెట్టుకోవడం సరికాదని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వాశిలి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించారని, రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన జగనన్న ప్రకటించిన నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని, ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ప్రభుత్వాలు గ్రామాలకు అందించిన సంక్షేమ పథకాలు కంటే ఎన్నోరెట్లు అధికంగా సంక్షేమాభివృద్ధిని అందజేశారని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా నూతన సంక్షేమ పథకాలను రూపొందించి వారిని ఆర్థిక స్థితిమంతులను చేశారన్నారు. వాశిలి పంచాయతీ పరిధిలో డిబిటి, నాన్ డిబిటి పథకాల ద్వారా 4643మంది లబ్ధిదారులకు రూ.13.28కోట్ల నిధులను ఇప్పటి వరకు అందజేసినట్లు వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామంలో 12 అభివృద్ధి పనుల కోసం రూ.40లక్షలు అందజేశామన్నారు. ప్రతిఒక్కరి సొంతింటి కలను నిజం చేసేందుకు జగనన్న లే అవుట్ ద్వారా 82మంది ఇంటి నివేశన స్థలాలు అందజేశామన్నారు. విద్యా వ్యవస్థలో నేటి సంస్కరణల్లో భాగంగా 33మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసినట్లు వివరించారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందిందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన వలంటీర్, సచివాలయం వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమం ప్రతి గడపకు చేరిందని, అలాంటి వలంటీర్లపై టిడిపి నాయకులు తొలి నుంచి అనేక విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ఇటీవల వలంటీర్లను ఉగ్రవాదులతో పోల్చుస్తూ టిడిపి నాయకులు మాట్లాడారని, వలంటీర్ వ్యవస్థను ఒక్కసారిగా ఆపేయాలని విధంగా వలంటీర్లపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. టిడిపి నాయకులు ఇప్పుడు ఓటమి భయం పట్టుకుందని, 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు తాను ప్రవేశపెట్టిన ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ప్రజల ముందు నిర్ధారించి చెప్పుకోలేకపోతున్నారని, దానిని జగన్ వారు ఏ విధంగా పాలన అందించారో ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్రజలందరూ జగనన్న పాలనతో సంతృప్తిగా ఉన్నారని, మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, గ్రామాల్లో ఎన్నికల ప్రచారాలకు వస్తున్న తమకు లభిస్తున్న జనాదరణ చూస్తేనే అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఎస్‌కె సోహెల్ ఖాన్ రెడ్డి, ఎఎస్‌పేట ఎంపిపి పద్మజా రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాథ్ రెడ్డి, జెడిపిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, స్థానిక సర్పంచ్ బొద్దు గిరినాయుడు, చెలికా హరిబాబు, గడ్డం శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, అంద్రా, రాజశేఖర్, జైపాల్ రెడ్డి తదితరులున్నారు.

మెట్టప్రాంతం అభివృద్ధే లక్ష్యం



ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్టప్రాంత అభివృద్ధే లక్ష్యంగా, నిరుద్యోగం వలసల నివారణకు వివేకానంద యూత్ ఎన్నికలకు సిద్ధమైందని వివేకానంద యూత్ నాయకులు యల్లా భూపతిరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఉదయగిరి నియోజకవర్గం మెట్ట ప్రాంతంపై ఇప్పటివరకు ఉన్న నాయకుల వివక్షత అభివృద్ధి దూరమైందన్నారు. వివేకానంద యూత్ గత ఐదు సంవత్సరాలుగా నుండి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని, ఈ ప్రాంతంలో విద్యను అభ్యసించి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం బాధాకరంగా ఉందన్నారు. తనతోపాటు ఎంతోమంది మేధావులు ఇంట్లో పూట గడవడం కష్టమై ఇతర రాష్ట్రాలకు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లడం ఇప్పటివరకు పాలించిన నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా వారిని వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వివేకానంద యూత్ అనేక నియోజకవర్గం ఎన్నికలకు సిద్ధమవుతున్నారని వారిని ఆదరించి సహకరించి తోడుగా నిలిచి ఈ ప్రాంత అభివృద్ధికి వలసల నివారణకు సహకరించాలని ఆయన కోరారు.

మలిశెట్టికి మాతృవియోగం



ప్రజాశక్తి-కావలి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు మాతృమూర్తి మలిశెట్టి ఈశ్వరమ్మ (75) మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వైకుంఠపురంలోని వారి నివాసానికి చేరుకుని ఆమె మృతదేహాన్ని దర్శించి, పూలమాలలేసి, నివాళులర్పించారు. మలిశెట్టి వెంకటేశ్వర్లును క్రిష్ణారెడ్డి ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంత్యక్రియల్లో పాల్గొన్న క్రిష్ణారెడ్డి శ్మశానం వరకు నడచి ఆమెకు అంతిమ వీడ్కోలు పలికారు. టిడిపి కుటుంబ సభ్యులు తెలిపారు.

'సువిధ పోర్టల్'ను వినియోగించుకోవాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్, ప్రచారాలకు అనుమతి, అఫిడవిట్ సమర్పణకు సువిధ పోర్టల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారెడ్డి ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ పోర్టల్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇప్పటివరకు 20 దరఖాస్తులు అందగా వీటిలో 2 తిరస్కరించామన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని శాంతినగర్లోని పడుగుపాడు సహకార సొసైటీ ప్రాంగణంలో చేపట్టనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేలా యువత సహకరించాలని పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జునరెడ్డి తెలిపారు. కోవూరులోని సొసైటీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గురువారం సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని దృష్టిలో పెట్టుకుని రెడ్ క్రాస్ సహకారంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సిఇఓ గోవర్ధన్, డైరెక్టర్ వి.ప్రసాద్, జనార్దన్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు నియోజకవర్గంలో త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల నాయకులు పూర్తిస్థాయిలో ఎన్నికల నియమావళిని పాటించాలని కోవూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన విషయాలను రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని నిబంధనల ప్రకారం సహకరించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున. ఎక్కువ మొత్తంలో డబ్బును తరలించరాదన్నారు.

మద్యం దుకాణంలో చోరీపై డిఎస్‌పి ఆరా

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని ప్రధాన రహదారి తాలూకా ఆఫీస్ ప్రహరీ గోడ సమీపంలోని ప్రభుత్వ మద్యం షాపులో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు షాపు తాళాలు పగలగొట్టి షాపులోని 8.70 లక్షలు అపహరించుకుపోవడం, దీంతో పాటు మద్యం కార్టూన్ బాక్సును కూడా తీసుకెళ్లారు. ఈ మేరకు మంగళవారం రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి మద్యం షాపును ఆకస్మికంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ఆయన వెంట కోవూరు సిఐ శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్‌పి హేమలత, కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, తదితరులున్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం

ప్రజాశక్తి-కోవూరు : ప్రజాస్వామ్య దేశాల్లో ఓటు అత్యంత కీలకమని దీనిని దృష్టిలో పెట్టుకుని యువత తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని స్వీప్ నోడల్ ఆఫీసర్ పీవీ రత్నం పేర్కొన్నారు. మండలంలోని పడుగుపాడు పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్లోని వైకే ఆర్అండ్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం డిగ్రీ విద్యార్థులకు ఓటు హక్కు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఓటుకు సంబంధించి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపిఎం ఎన్. రవిశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎస్‌ఐ

ప్రజాశక్తి-అనంతసాగరం : ఆటోబోల్తా పడి గాయాలపాలైన డ్రైవర్‌ను ఎస్‌ఐ సుబ్బారావు అతనికి ప్రథమ చికిత్స అందించి మానవత్వ చాటుకున్నారు. మండలంలోని కంభంపాడు ఇసుక రీచ్ సమీపంలో మోటార్ బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. వాహనం నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో స్పందించిన సోమశిల ఎస్‌ఐ సుబ్బారావు ఆర్ఎంపి డాక్టర్ వద్ద ప్రథమ చికిత్స చేయించి, 108వాహనంలో ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు.

దేశంలో బిజెపిది నిరంకుశ పాలన

ప్రజాశక్తి-కావలి రూరల్


మాట్లాడుతున్న మాదాల వెంకటేశ్వర్లు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిరంకుశంగా పరిపాలిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, అందుకే ఇండియా కూటమి ఏర్పడిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు తెలియజేశారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు జి.మధుసూదన్ రావు అధ్యక్షతన స్థానిక శివరామసుబ్బయ్య భవనం సిపిఎం కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితులు దృష్ట్యా కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీ, ఇంకా మరికొన్ని పార్టీలతో కలిసి ఇండియా కూటమిగా ఏర్పడినట్లు తెలియజేశారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోడీ పరిపాలనలో దేశం అనేక సమస్యలలో చిక్కుకుందని, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపికి వేలకోట్ల రూపాయలు వచ్చాయని ఇంకా ఏ పార్టీకి ఇంత ఫండ్ రాలేదని, బాండ్ రాని ఏకైక పార్టీ సిపిఎం అని తెలియజేశారు. దేశంలో బిజెపి పార్టీ పెట్టుబడిదారుల సంస్థల నుంచి ఫండ్ దోచుకుంటుందని, ప్రశ్నించినా.. ఎదిరించినా.. అటువంటి వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపుతుందని విమర్శించారు. ఇందుకు నిదర్శనమే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, కవిత అరెస్టులు అని తెలిపారు. బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా సిఎఎ తెచ్చి ముస్లిములను భయాందోళనకు గురిచేస్తుందని దుయ్యబట్టారు. ఇది చాలా దుర్మార్గమైన విషయమన్నారు. ప్రజా సమస్యలు నిరుద్యోగ సమస్యలు ఇచ్చిన వాగ్దానాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా, మతాన్ని ముందుకు తెచ్చి కులాల మధ్య తగాదాలు పెట్టి ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. అంతేకాకుండా మూడో సారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికే రాజ్యాంగ మూలాలను దెబ్బతీసిందని, బిజెపి పరిపాలన అంతా పెట్టుబడిదారులకు దోచి పెట్టే విధంగా ఉందని, విశాఖ ఉక్కుతోపాటు ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తూ కార్మికులను వీధులపాలు చేస్తుందని ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. మతం పేరుతో ముందుకు వస్తుందని దుయ్యబట్టారు. బిజెపి ప్రమాదకరమైన విధానాలను రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీలు బలపరుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం అధికార పక్షం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ కేంద్రంలో మాత్రం నరేంద్ర మోడీకి జపం చేస్తున్నారని విమర్శించారు. బిజెపి విధానాలను బలపరుస్తున్న పార్టీలకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రంలో బలపరుస్తున్న పార్టీలను ప్రజలు ఓడించాలని దేశ భవిష్యత్ కోసం ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలుగా ఉన్న ఇండియా కూటమిని ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు పార్టీ ఆదేశాల మేరకు ఇండియా కూటమిని బలపరిచే దశలో కార్యకర్తలందరూ పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు పి.తిరుపాలు, వై.కృష్ణమోహన్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ సహకరించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు


మాట్లాడుతున్న మాజీ ఎంపి ఎం.రాజమోహన్‌రెడ్డి

రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని మాజీఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఏపిలగుంటలో రచ్చబండ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ కాలంలో విద్యాభివృద్ధి కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, దాంతో గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులెందరో చదువుకున్నారన్నారు. ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ తోపాటు విద్యా వ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో రైతన్నల కోసం సాగునీటి ప్రాజెక్టు విషయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి భవిష్యత్తును ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వారని, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు ఏర్పాటుకు రెండుసార్లు శిలాఫలకాలు వేసి కూడా పనులు చేయలేకపోయారన్నారు. 2004లో సిఎం అయిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెట్టప్రాంతాల వారి కోసం వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఇటీవల ప్రారంభించి సాగునీటిని అందజేసినట్లు, ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల మన ప్రాంతానికి పెద్దగా ఉపయోగం ఉండదని తెలపడంతో సోమశిల హైలెవల్ కెనాల్ పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ ప్రాజెక్టు పనులు సాగుతున్నాయని, దాని ద్వారా సోమశిల జలాశయం నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని, రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో పూర్తయి ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసేందుకు మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎంఎల్‌ఎగా మేకపాటి విక్రమ్ రెడ్డిలను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, స్థానిక సర్పంచ్ భూమన నారాయణరెడ్డి, ఎంపిటిసి హాజరత్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ మౌలాలి, సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు బేరి రామ్మోహనరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు


కండువా కప్పుతున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ వైసిపి కార్యాలయంలో మంగళవారం 17వ వార్డ్ మాజీ టిడిపి ఇన్‌ఛార్జి పులిమి రామిరెడ్డికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కావలి మండలం రుద్రకోట పంచాయతీ నుంచి టిడిపి, జనసేన, బిజెపి, పసుపులేటి సుధాకర్ వర్గాలకు చెందిన అరవై కుటుంబాల వారు కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కావలి పట్టణంలోని రామ్మూర్తిపేటలోని పార్టీ కార్యాలయంలో కోలాహలంగా జరిగిన చేరికల కార్యక్రమంలో వీరందరినీ కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రుద్రకోట వడ్డెపాలెం నుంచి పెద్దసంఖ్యలో తమ పార్టీలో చేరడంపై హర్షంవ్యక్తం చేశారు. దేవళ్ళ బసవయ్య, సుబ్బరాజు, శీనయ్య, వల్లెపు రాధయ్య, తమ్మిశెట్టి శీనయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. టిడిపికి చెందిన దేవళ్ల శివరాజు, నాగరాజు, గండికోట చిన్నారావు, కొండయ్యలతో పాటు జనసేన నుంచి తమ్మిశెట్టి చినవెంకయ్య, గండికోట కొండలరావు, చంద్రగిరి గోవిందు చేరారు. అలాగే పసుపులేటి వర్గానికి చెందిన గండికోట నరసింహ, మాధవ, ఉప్పురవి, రమణయ్య, చినకోటేశ్వరరావు, తమ్మిశెట్టి ఆంజనేయులు, దేవళ్ళ రవీంద్ర, వల్లెపు అరుణ్, తన్నీరు వెంకటేశ్వర్లు, వైసిపిలో చేరారు.

మూలే వినయ్‌రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి



మాజీ సొసైటీ అధ్యక్షులు వైసిపి నాయకులు మూలే వినయ్ రెడ్డికి పట్టణ వైసిపి నాయకులు సలీం ఆధ్వర్యంలో యువత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను గ్రామాల అభివృద్ధి తమ సొంత నిధులతో చేస్తున్న ఎంపిపి మూలే పద్మజ వినయ్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఆయన సేవలకు తనవంతుగా పట్టణంలోని పలువురు వీధుల నాయకులు కార్యకర్తలు అభిమానులతో సన్మానం చేశామన్నారు. మూలే వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఘన విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి


ఆర్థికసాయం చేస్తున్న నాయకులు

పొదిలి తిరుపాల్ మృతిని కుటుంబ సభ్యులకు ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం స్థానిక అరుంధతీయ వాడలోని మృతుడు పొదిలి తిరుపాల్ కుటుంబ సభ్యులకు ఎపి ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లిపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో వారికి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో గడ్డం బాబు యర్రగుడ్ల బాబు నాగేళ్ల మనీష్ కుటుంబీకులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

- అధికారులకు విన్నవించిన రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


ఆక్రమణకు గురైన స్థలం

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని స్పార్క్ వెంచర్ వద్ద ఉన్న ప్రభుత్వ ఇరిగేషన్ స్థలాన్ని కొందరు అక్రమార్కులు ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కౌలు రైతుసంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, మండల ఎపి రైతుసంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్ అధికారులను కోరారు. ఆ మేరకు వారు ఇరిగేషన్ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు స్పార్క్ సిటీ లే అవుట్‌లో ఆత్మకూరు చెరువు అలుగుల ఆక్రమణలు జరిగి ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ టౌన్ ప్లానింగ్ కంట్రీ బోర్డ్ మంగళగిరి వారు మ్యాప్‌ను తయారుచేసి సదరు ఆక్రమణలను తొలగించమని ఆ ప్లాట్లను క్రమబద్ధీకరించవద్దని నివేదికను అందించారన్నారు. ఎపి రైతుసంఘం, కౌలు రైతుసంఘం మండల శాఖల ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. లోకాయుక్త న్యాయస్థానంలో కూడా ఫిర్యాదు చేసి ఉన్నామని తెలిపారు. ఈ మధ్యకాలంలో సర్వేనెంబర్ 900లో కొంతమంది గుడి నిర్మాణానికి చర్యలు ప్రారంభించారని, ఈ ప్రదేశంలో గుడి నిర్మించినందువలన మిగులు జలాలు వాసిలి చెరువుకు చేరవన్నారు. నరసాపురం వెంకట్రావు పల్లె ఆత్మకూరు చెరువు ఆయకట్టులో కొంతభాగం సుమారు ఒక వెయ్యి ఎకరాలకు సాగునీరు అందకుండా పోతుందన్నారు. కాలువకు అడ్డంగా ఈ నిర్మాణం, బ్లాకులలో ఇళ్ల నిర్మాణం జరిగితే వర్షాకాలంలో చెరువు అలుగులు ప్రవహించే నీరు పారేందుకు మార్గాలు లేక ఈ జలాలు ఆత్మకూరు పురపాలక సంఘంలోని 3, 4, 5 వార్డుల్లోకి ప్రవహించి ఈ ప్రాంతాలను ముంపునకు గురిచేస్తాయన్నారు. 2020వ సంవత్సరంలో వచ్చిన తుపానుకు ఈ ప్రాంతమంతా ముంపుకు గురైన సంగతి అందరికీ తెలిసిందేనని తెలిపారు. ఈ విషయాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని ఆత్మకూరు ఇరిగేషన్ శాఖ అధికారులు అలుగు వాగు ప్రారంభంలో తలపెట్టిన గుడి నిర్మాణాన్ని చేయవద్దని హద్దులకు స్టోంచులు వేసి ఆక్రమణలు చేయరాదని బోర్డులను కూడా పెట్టినా ఆక్రమణదారులు అవేమి పట్టించుకోకుండా ఇరిగేషన్ శాఖ ఏర్పాటు చేసిన స్టోంచులను పూడ్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఆత్మకూరు పురపాలక సంఘం విలీన గ్రామాలైన నరసాపురం వెంకట్రావు పల్లె, వాసిలి గ్రామాల రైతాంగానికి ఉన్న ఏకైక సాగునీటి మార్గానికి ఆటంకం కల్పించడం రైతాంగాన్ని కలవర పెడుతోందన్నారు. సుమారు 20ఎకరాల్లో స్పార్క్‌సిటీ లేఅవుట్ ఏర్పాటు చేసి ఉన్నారని, ప్రజా ప్రయోజనాల రీత్యా లే అవుట్ విస్తీర్ణంలో 10శాతం స్థలాన్ని ప్రజాప్రయోజనాలకు ఇవ్వాల్సి ఉంటుంది కానీ సదరు లేఅవుట్ యజమాని కనీసం ఒక్క సెంటు భూమిని కూడా ప్రజాప్రయోజనాలకు రిజర్వ్ స్థలాన్ని పురపాలక సంఘానికి అప్పగించలేదన్నారు. గుడి నిర్మాణం చేసే వ్యక్తులు సదరు లేఅవుట్ యజమానిని సంప్రదించి గుడికి కావాల్సిన స్థలాన్ని రిజర్వుడ్ స్థలంగా కేటాయించమని డిమాండ్ చేసి స్పార్క్‌సిటీ లేఅవుట్‌లో పాఠశాల విద్యుత్ ట్రాన్స్‌ఫారాలు, గుడి, పార్కు తదితర ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించే విధంగా డిమాండ్ చేయాలని కోరారు. ఆత్మకూరు చెరువు ఆయకట్టు రైతాంగానికి ఆటంకాలు కలగజేయకుండా వారికి తమవంతు సహకారాన్ని ఇవ్వాలని ఆత్మకూరు రైతుసంఘం, కౌలు రైతుసంఘం నాయకులు కోరారు.

ఎంఎల్ఎ ఆక్రమణలపై క్రిష్ణారెడ్డి విమర్శలు

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

123 ఎకరాల ప్రభుత్వ భూమిని కావలి ఎంఎల్ఎ, వారి అనుచరులు ఆక్రమించింది నిజం కాదా.. అని టిడిపి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం కావలి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం లేని కావలిని ప్రస్తుతం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పనిచేసిన ఎంఎల్ఎలు ప్రజల కోసం పని చేశారని, కానీ ఆయన మాత్రం దోపిడీ చేసి దోచుకోవడానికే పనిచేశారని విమర్శించారు. కావలిలో పోటీ చేసే అర్హత ఎంఎల్ఎకు లేదన్నారు. కార్యక్రమంలో కావలి టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రూరల్ మండల ఎన్నికల కన్వీనర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, బోట్లగుంట శ్రీహరి నాయుడు, నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, నియోజకవర్గ యువత అధ్యక్షులు పూడిపర్తి మురళి, ఎస్‌సిసెల్ పట్టణ అధ్యక్షుడు అక్కిలగుంట సూర్యప్రకాష్, శ్రీధర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, భోగ్యం కిషోర్ రెడ్డి, ముస్లిం నాయకులు హాజరత్, చిట్టాబత్తిన మాల్యాద్రి, వల్లూరి వెంకటకిరణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతసాగరం : డాక్టర్ అంబేద్కర్ గురుకుల విద్యాసంస్థల వారు మార్చి 10న నిర్వహించిన 5వ తరగతి ప్రవేశ పరీక్షల్లో లింగంగుంట ఎంపిపి స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రధానోపాధ్యాయులు అల్లాభక్షు తెలిపారు. తమ పాఠశాల నుండి పలు గురుకుల పాఠశాలల్లో 6మంది విద్యార్థులు ఎం.ప్రణవి ఆదూరుపల్లి, ఎస్.శ్రావ్య, సాహితి సంగం, హేమచందు చిల్లకూరు, పిఆర్ వినయ్ నాయుడు పేట, ఎంపి మౌనిష్ కోట గురుకులాల్లో సీట్లు సాధించారని తెలియజేశారు. సహకరించిన లైబ్రేరియన్ నారాయణరావు, సిఆర్‌పి మహబూబ్ బాషా,ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంఇఒలు కృతజ్ఞతలు తెలియజేశారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-మర్రిపాడు : ఎన్నికలు సందర్భంగా జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో తమిళనాడుకు చెందిన మూడు మద్యం ఫుల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

పలుచోట్ల ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు


మర్రిపాడు చెక్‌పోస్ట్ వద్ద ఎస్‌పి

: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. చెక్‌పోస్ట్ వద్ద ఉన్న సిబ్బందికి పలు సూచనలు సలహాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 18చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేసి 24 గంటలు విధులు నిర్వహిస్తూ నిబంధనలు కఠినతరం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు రూ.10కోట్లు నగదు, 480కేసులు నమోదు చేశామన్నారు. ఆయనవెంట ఆత్మకూరు సిఐ వేణు, ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-సీతారామాపురం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీతారామపురం మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతాలైన నారాయనమ్మ పేట, చిన్నాగంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను మంగళవారం ఎస్‌పి కె.తిరుమలేశ్వర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 18 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు, వాటిలో 15 చెక్ పోస్టులను జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో, 3 చెక్ పోస్టులను జిల్లా లోపు ఏర్పాటు చేశామన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద 24 గంటలు వాహనాల తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఇప్పటి వరకు అక్రమంగా తరలిస్తున్న దాదాపు పది కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణ, ఉదయగిరి సిఐ వి.గిరిబాబు, సీతారామపురం ఎస్ఐ పి.అనూష, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల ఏర్పాటు పరిశీలనపై ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వర్ రెడ్డి మంగళవారం ఆయన ఉదయగిరి సిఐ సర్కిల్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 18 చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేశామన్నారు. వాటి ఏర్పాటు పర్యవేక్షణకు 26 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఏర్పాటు చేసి ఇప్పటికే తనిఖీలు చేపట్టేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. అందులో భాగంగా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని చెక్ పోస్టులను తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో వేల్పుల గిరిబాబు, ఎస్ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, వరికుంటపాడు ఎస్ఐ తిరుపతయ్య, దుత్తలూరు ఎస్ఐ ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : తిమ్మారెడ్డిపల్లి చెక్ పోస్టును ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి నేపథ్యంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే, మభ్యపెట్టే వస్తువులు రవాణా నియంత్రణకు జిల్లాలో మొత్తం 26 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, జిల్లా సరిహద్దుల్లో 18 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయనవెంట కావలి డిఎస్‌పి వెంకట రమణ, సిఐ గిరిబాబు, ఎస్ఐ తిరుపతయ్య, సిబ్బంది ఉన్నారు.

కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-కోవూరు


మాట్లాడుతున్న గోనె దయాకర్

కోవూరు కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు గోని దయాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు చక్కెర కర్మాగారాన్ని 2013లో మూసివేయడం జరిగిందని, అప్పటినుంచి దాంట్లో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు ఎటువంటి జీతభత్యాలు చెల్లించలేదన్నారు. ఇప్పటివరకు సుమారు 22.33 కోట్ల రూపాయలు జీతాలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఈ కర్మాగారంలో మూసివేసే నాటికి 200 మంది కార్మికులు పనిచేస్తున్నారని ఇప్పటివరకు వివిధ కారణాలు అనారోగ్యం కారణాలవల్ల 60 మంది వరకు మతి చెందారని తెలిపారు. అనేకమంది ఉద్యోగులు, కార్మికులు రిటైర్ అయ్యారని వారు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని తెలిపారు. కార్మిక జీతాలు విషయమై అనేక రూపాల్లో అనేకధపాలుగా సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారని, అయినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన కనిపించలేదన్నారు. రాష్ట్రంలో మూసివేసిన కర్మాగారాల్లో బకాయిలను ఆ ప్రాంతంలో శాసనసభ్యులు, మంత్రులు చొరవ తీసుకుని ప్రభుత్వ నుంచి వసూలు చేసి చెల్లించడం జరిగిందని తెలిపారు. అనకాపల్లి, చిత్తూరు రేణిగుంట, కడప సుగర్ ఫ్యాక్టరీల్లోని కార్మికులకు బకాయిలను చెల్లించారు. ఇక్కడ కార్మికులు అనేక ధపాలుగా జిల్లాలోని మంత్రులను, శాసనసభ్యులు, ఎంపిలను, రాజ్యసభ సభ్యులను, అధికారులను కలవడం జరిగిందని ఆయన ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అమరావతిలో అధికారులను పలుధపాలుగా కలిసి జీతాలు బకాయిలు చెల్లింపు విషయమై మాట్లాడడం జరిగిందని తెలిపారు. దీనిపై అక్కడ అధికారులు మీకు జీతాలు మంజూరయ్యాయని త్వరలో చెల్లిస్తామని చెప్పారు. అవి కార్యరూపం దాల్చలేదు దీనిపై ఆందోళన చెందిన కార్మికులు జనవరిలో ఫ్యాక్టరీ వద్ద ధర్నాకు దిగారు. దీంతో ధర్నా కార్యక్రమం చేపట్టారన్నారు. రాబోయే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని మన శాసనసభ్యులు హడావుడిగా కోవూరులో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో కార్మికుల జీతాలు మంజూరయ్యాయని ఒక వారంలో వాళ్ళ ఖాతాలో జమవుతాయని ప్రకటన చేయించారు. దానికి సంతోషించిన కార్మికులు వారి పాలాభిషేకాలు కూడా చేశారన్నారు. ఇది జరిగి రెండు నెలలైన ఒక్క పైసా కూడా జమకాలేదన్నారు. జిల్లాలోని అధికారులు, మంత్రులు, శాసనసభ్యులు, అధికార, ప్రతిపక్ష నాయకులు చొరవ తీసుకొని కార్మికుల జీతభత్యాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఎన్నికల జరుగుతున్నందున ఓట్ల కోసం అధికార, ప్రతిపక్ష నాయకులు తమ నివాస ప్రాంతాల్లోకి వచ్చినప్పుడు కార్మికుల కుటుంబంలో కుటుంబ సభ్యులు ఈ విషయమై నాయకులను నిలదీస్తామనిహెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు చల్ల కొలుసు మల్లికార్జున, పొతంశెట్టి శ్రీనివాసులు, కోడి రెక్కల చెన్నయ్య, స్వర్ణ మునుస్వామి, కార్మికులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-సీతారామపురం: సంక్షేమ పథకాల సారథిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నెమళ్లదిన్నె, జయపురం, దేవిశెట్టిపల్లి పంచాయతీల్లో ఆయన విజయసంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకపాటి కుటుంబం గత 40సంవత్సరాల నుండి ప్రజలకు సేవ చేస్తూ ఉన్నారన్నారు.కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పిసి అల్లూరురాజు, చెరుకుపల్లి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పండ్లు అందజేస్తున్న దృశ్యం

ఆదరణ కేంద్రంలో పండ్లు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట

స్థానిక భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో కె.నరసింహారావు, నందిని కుమారుడు మాస్టర్ కొమరా చేతన్ సాయి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. చేతన్ సాయి తల్లి, తండ్రులు ఆదరణకేంద్రంలో పిల్లలకు బిర్యాని, పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ రావు మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలో తన కుమారుని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అనాథలను, అభాగ్యులను హక్కుల చేర్చుకుని వారికి సేవలందిస్తున్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి, భవానీలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసులు, క్రిష్ణయ్య, సీనమ్మ, ప్రియాంక, మనీష, గంగోత్రి, పునర్ నవి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి కైలాసం దంపతులు రాజీనామా

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కొత్తూరు వైసిపి నాయకులు కైలాసం శ్రీనివాసుల రెడ్డి వారి సతీమణి వైస్ఎంపిపి కైలాసం లావణ్య దంపతులు మంగళవారం వైసిపికి రాజీనామా చేశారు. మంగళవారం వారి నివాసం వద్ద ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపికి తాము విధేయులుగా ఉన్నామనీ కానీ వైసిపికి చెందిన ఓ కీలక నేత ప్రవర్తన వల్ల తాము రాజీనామా చేస్తున్నామన్నారు. తాము పలుమార్లు ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. అందుకే మనస్థాపం చెంది పార్టీని విడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆయనవెంట పలువురు కార్యకర్తలున్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-అల్లూరు

అంబేద్కర్ యువజన సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వతంత్ర అభ్యర్థి అల్లూరు బోడి సత్రంలో ఇంటింటి ప్రచారం ప్రారంబించారు. ఎస్సి ఎస్టి మైనార్టీ హక్కులు భంగం కలగకుండా కాపాడుకునేలా ప్రతిఒక్కరూ ఓటు తనకే వేయాలని కోరారు. కార్యక్రమంలో లాయర్ కోవూరు బాబు, కప్పల నవీన్ కుమార్, కాకాని రంగయ్య, ఎల్లు సుబ్రహ్మణ్యం, కాలగంధం కిరణ్ కుమార్, పొట్లూరు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కఠిన చర్యలు తప్పవని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు. స్థానిక పరమేశ్వరి నగర్, వాకర్స్ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను మంగళవారం ఆయన పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార వాణిజ్య ప్రాంగణాలలో చెత్త బుట్టలను తప్పనిసరిగా వినియోగించాలని, వాటిపై నగర పాలక సంస్థ కేటాయించిన లోగో స్టిక్కర్‌ను అతికించాలన్నారు. డ్రెయిను కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్ల మురుగు నీటి ప్రవాహంలో అడ్డంకులు ఏర్పడుతాయని, ప్రతిఒక్కరూ క్రమశిక్షణగా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలన్నారు అనంతరం స్థానిక డివిజన్‌లో జరుగుతున్న దోమల



మురుగు కాలువలో చెత్తను పరిశీలిస్తున్న దృశ్యం

నివారణా చర్యల్లో భాగమైన ఫాగింగ్, మందు పిచికారీ, డ్రెయిను కాలువల పూడికతీత పనులను పర్యవేక్షించారు. ప్రధాన రోడ్లపై వాహనదారులకు ఇబ్బందిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. వాటిని గోశాలకు తరలిస్తామన్నారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్థానిక పరమేశ్వరి నగర్ ప్రాంతంలో సంచరిస్తున్న పశువులను కల్లూరుపల్లి గోశాలకు ప్రత్యేక వాహనాల ద్వారా తరలించారు. వాహన ప్రమాదాలకు కారణమవుతున్న పశువులు యధేచ్ఛగా రోడ్లపై సంచరించడాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టం చేశారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎన్నికల నియమావళి నిబంధనలను తప్పక పాటించాలని ఎంపీడీఓ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండలంలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల కోడ్‌ను పుర స్కరించుకొని అన్ని



మాట్లాడుతున్న ఎంపిడిఒ

గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నియామవళిని తూచా తప్పకుండ పాటిస్తున్నట్లు తెలిపారు. అందుకోసం గ్రామ పంచాయతీల్లో కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా బ్యానర్లు ఏర్పాటు చేయడం ఫ్లెక్సీలు కట్టడం, ఇతరత్రా ఏ నిబంధనలు అతిక్రమించినా చర్యలు తప్పవన్నారు. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులపై నిఘా ఉంచుతామని తెలిపారు. నిబంధనల మేరకే ఎన్నికల వ్యయం ఉండాలన్నారు. ఎన్నికల ప్రచార సరళిపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలపై నిఘాపెట్టినట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక దర్గామిట్ట ప్రాంతంలోని నగరపాలక సంస్థ ప్రాథమికోన్నత పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ మార్చి 6వ తేదీన ప్రమాదానికి గురై చిన్న వయసు లోనే చనిపోయిన చిరుద్యోగి ప్రవీణ్ కుమార్ కుటుంబానికి బహుజన టీచర్స్ అసోసియేషన్(బిటిఏ) జిల్లా శాఖ పక్షాన రూ.1 76,014/-(ఒక లక్ష డెబ్బై ఆరువేల పద్నాలుగు రూపాయలు) ఆర్థిక సహాయంగా అందజేశారు. మంగళవారం ఈ ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ సమక్షంలో బిటిఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణుగోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ తరపున జిల్లానలుమూలల నుండి ఉపాధ్యాయులు స్పందించి ప్రవీణ్ కుటుంబానికి బాసటగా నిలవాలని వారికి తోచినంత సహాయాన్ని అందించడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వం నుంచి మృతుడి కుటుంబానికి రావాల్సినటువంటి అన్ని రకాల సదుపాయాలు అందజేసేందుకు కృషి చేస్తామ న్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులకు ఆపద జరిగినప్పుడు ముందుండి స్పందిస్తుందని, వారిని ఆదుకు ంటుందన్నారు. బిటిఏ అసోసియేట్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్, ప్రవీణ్ కుమార్ భార్యకు మున్సిపల్ కమిషనర్ ఆఫీసులో వెంటనే ఉద్యోగం ఇవ్వాలని కమిషనర్‌ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ మాట్లాడారు. బిటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ , కార్యదర్శి రఘు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మల కష య్య ,రవి నగర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున , చెన్నకేశవ , కృష్ణ , రవి రవీంద్ర నాథ్ ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

కార్యకర్తలతో సమావేశం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట పేదలంతా జగన్ వైపే ఉన్నారనీ, కోటీశ్వరులు మాత్రం వలసలు వెళ్లారని కోవూరు వైసిపి అభ్యర్థి నల్లపు రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మైపాడు గ్రామంలో వైసిపి నాయకులతో కలిసి మైపాడు సర్పంచ్ సంగం వెంకయ్య నివాసం వద్ద కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా సంగం వెంకయ్య గ్రామస్థులతో కలిసి ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంఎల్ఎ ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ వెంట నడిచిన నాయుకలను ఎప్పటికీ గుర్తుంచు కుంటనన్నారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల పేదప్రజలకు సమన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ చైర్మన్ మావులురు శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర పసుగణాబివ్రిద్ది సంస్థ చైర్మెన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, బట్టేపాటి నరేంద్ర రెడ్డి, జెడ్‌పి వైస్ చైర్మెన్ శ్రీహరికోట జయలక్ష్మి, కొండూరు అనిల్ బాబు, సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి, రావురు సర్పంచ్ ఉడత వెంకట శేషయ్య, శ్రీహరికోట ప్రసాద్, ఎంపిటిసి రమణయ్య, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జ్వాలాముఖి సన్నిధిలో మంత్రి "కాకాణి"

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మంగళవారం మండలంలోని వరిగొండ గ్రామంలో వెలిసిన శ్రీ జ్వాలాముఖి అమ్మవారి సన్నిధిలో గడిపారు. ఆల య ట్రస్ట్ బోర్డు ఛైర్‌పర్సన్ కోసూరు రవీంద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు ముందు అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. శ్రీ జ్వాలాముఖి అమ్మవారు ప్రజల కోరికలు తీర్చే కల్పవల్లిగా వెలుగొందు తున్నారని చెప్పారు. భవి ష్యత్తులో శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రంగా రాష్ట్ర స్థాయిలో అభివద్ధి చేస్తామని చెప్పారు. ముందుగా ఆల య అర్చకులు బొడ్డుపల్లి శ్రీనివాసన్ శర్మ, బొడ్డుపల్లి మోహన్‌కృష్ణ, ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ ధర్మ దాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తాతా శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో వైసీ పీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, డెయిరీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ చిల్ల కూరు సుధీర్ రెడ్డి, వైసీపీ నాయకు లు గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, చి ల్లకూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని చింతోపు, ముంగలదరువు, సౌత్ ఆములూరు పంచాయతీల్లో మంగళవారం వైసీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఈ మేరకు సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తిలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గంలో, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలో చేపట్టి అభివద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వారు వివరించారు. ఎన్నికల ప్రచారంలో వైసీపీ నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, తలమంచి సురేంద్ర బాబు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలి

ప్రజాశక్తి-వెంకటాచలం: విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హర్ష తెలిపారు. ఈ సందర్భంగా వి.ఎస్.యు రిజిస్టర్ డాక్టర్ రామచంద్ర రెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రెండు, నాలుగు సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసి 90 రోజుల తరువాతే పరీక్షలు నిర్మించాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరేంద్ర,చరణ్ తదితరులు పాల్గొన్నారు.



వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షేక్ మున్వర్ మృతి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు జెండావీధికి చెందిన సేవాతత్పరుడు, వక్ఫ్‌బోర్డు మాజీ ఛైర్మన్ షేక్ మున్వర్ మృతి చెందారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని టీడీపీ అగ్రనేతలు మంగళవారం విచారం వ్యక్తం చేశారు. జెండావీధిలోని మున్వర్ నివాసానికి రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, టీడీపీ ముఖ్యనేతలు తరలి వెళ్లి మున్వర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ... మంచి నేతగా ఎదుగుతున్న మున్వర్‌భాయ్ లేని లోటు తీర్చలేనిదని బాధను వ్యక్తం చేశారు. మున్వర్ పరమపదించడం చాలా దిగ్భ్రాంతికి కలిగించిందని చెప్పారు. . అల్లాహ్ కరుణ కటాక్షలు ఆయన కుటుంబసభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిం చారు.

ఘనంగా సోమిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వెంకటాచలం

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో 1994 టీడీపీ ఫలితాలు పునరావతమవడం ఖాయమన్నారు. అందరు కలిసికట్టుగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించు కుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మామిళ్లపల్లి శ్రీనివాసులు నాయుడు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు దువ్వూరు లక్ష్మమ్మ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, సోమిరెడ్డి అభిమానులు తదితరులున్నారు.